క్లుప్తంగా

భూ నిర్వాసితులకు పరిహారం అందించాలి



పోలీసులతో మాట్లాడుతున్న బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్‌నాయక్

దేవరకొండ: మండల పరిధిలోని గొట్టిముక్కల ప్రాజెక్టు భూనిర్వాసితులకు ప్రభుత్వం పూర్తిస్థాయి పరిహారం అందించాలని బీఎస్పీ దేవరకొండ అసెంబ్లీ నియోకవర్గ ఇన్‌చార్జి రామావత్ రమేశ్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన భూనిర్వాసితులతో కలిసి ప్రాజెక్టును సందర్శించి మాట్లాడారు. ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించడంతో పాటు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విషయం తెలుసుకున్న పోలీసులు ప్రాజెక్టు వద్దకు వెళ్లి భూనిర్వాసితులతో మాట్లాడి ప్రాజెక్టు నిర్మాణ పనులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఇమ్రాన్, జాన్, వంశీ, కళ్యాణ్‌నాయక్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వినోద్‌నాయక్



మిర్యాలగూడ: పట్టణంలో ఈ నెల 1, 2వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర 3వ మహాసభల్లో దామరచర్లకు చెందిన మాలోతు వినోద్‌నాయక్‌ను సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం వినోద్‌నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల సమస్యల పరిష్కారానికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుమని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

'డబుల్' ఇళ్ల లిస్టును రద్దు చేయాలి



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్: అనర్హులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల లిస్టును రద్దు చేసి, క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే పేదలకు ఇళ్లను కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని పార్టీ కార్యాలయలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఒక్కో వార్డులో మూడు వందల పైగా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకుంటే కేవలం నలుగురికే ఇళ్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని అన్నారు. డ్రా పద్ధతి కారణంగా ఇప్పటికే ఇళ్లు ఉన్నవారికి, ధనవంతులకు ఇళ్లు వచ్చాయని ఆరోపించారు. లిస్టు రద్దు చేయకపోతే సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎండీ సయ్యద్, నాయకులు బంటు రాజేశ్వరి, వలపట్ల వెంకన్న, జలీల్, లీల, శాంతి, శకుంతల, వాసు తదితరులున్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచాలి

మిర్యాలగూడ టౌన్: పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పలు సంక్షేమ హాస్టళ్లను బీసీ సంక్షేమ సంఘం నేతలు సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ.. సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. దీనిపై సీఎం కేసీఆర్ జోక్యం చేసుకోవాలని కోరారు. మంత్రి వర్గ ఉప సంఘం కేవలం 25శాతం మాత్రమే మెస్ చార్జీలు పెంచాలని ప్రతిపాదన చేయడం దురదృష్టకరమన్నారు. 2017 తర్వాత మళ్లీ ఇప్పటివరకు మెస్ చార్జీలు పెంచకపోవడం సరికాదన్నారు. అదే విధంగా గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో కూడా మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, మురళీయాదవ్, మల్లికంటి వెంకటయ్య, సంజీవ్, వంశీ, గోపి, సాయి, అనిల్, వేణు, అంజియాదవ్, నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ హాస్టల్‌లో భోజనం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నేతలు

పేదలపై భారం మోపుతున్న మోదీ



మిర్యాలగూడ: మాడ్గులపల్లిలో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు



మిర్యాలగూడ అర్బన్: కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ: గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేదలపై పెను భారం మోపుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శనివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో అద్దంకి–నార్కట్‌పల్లి రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచుతుండడంతో పేద ప్రజలు బతికే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా కేంద్రం పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, శేఖర్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

మిర్యాలగూడ అర్బన్: పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఐద్వా ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డులో శనివారం మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు రూ.400 ఉన్న గ్యాస్ ధర ఇప్పుడు రూ.1200 చేరిందన్నారు. ఈశాన్య రాష్ట్రాల ఎన్నికలు అయిపోగానే గ్యాస్ ధరను రూ.50 పెంచడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, మంగారెడ్డి, రాములు, రామారావు తదితరులున్నారు.

అర్హులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలి



దామరచర్లలో రహదారిపై ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ: తెలంగాణ ప్రభుత్వం అర్హులైన గిరిజన రైతులందరికీ పోడు భూముల పట్టాలు ఇవ్వాలని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బీఎల్ఆర్) అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో అద్దంకి–నార్కట్‌పల్లి రహదారిపై కాంగ్రెస్ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోడు భూముల సర్వేలో నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా అధికార పార్టీ నాయకులకు మాత్రమే పట్టాలు ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. 2005 ముందు కబ్జాలో ఉండి పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజనులను గుర్తించి పట్టాలు అందించాలని, 2019 తర్వాత కబ్జాలో ఉన్నవారిని జాబితాలో నుంచి తొలగించాలన్నారు. నిజమైన లబ్ధిదారులను ఫారెస్ట్ నిబంధనలకు అనుగుణంగా రీసర్వే చేయించి అవకతవకలకు పాల్పడిన అధికారులు, ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలన్నారు. పోడు భూములపై రీ సర్వే చేయించి సమగ్ర నివేదికను గ్రామపంచాయతీలో ఉంచి వాటిపై అభ్యంతరాలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దళిత గ్రామీణ చైతన్య సభలను జయప్రదం చేయాలి

హాలియా: తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నిర్వహించనున్న దళిత గ్రామీణ చైతన్య సభలను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి పిలుపునిచ్చారు. శనివారం హాలియా పట్టణంలో సంఘం నాయకులతో కలిసి ఆయన చైతన్య సభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగ ఫలాలను సాధించేందుకు గాను దళితలంతా ఐక్యంగా పోరాడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత వర్గాలకు కేటాయించిన నిధులను సక్రమంగా ఖర్చు చేసి వారి అభివృద్ధికి బాటలు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం దళిత సంక్షేమ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా సామాజిక కార్యకర్త లింగాల ప్రభాకర్‌ను నియమించారు. కార్యక్రమంలో దుబ్బ కోటేష్, లింగాల నాగయ్య, కొమ్ము ప్రభు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ఉధృతం చేస్తాం



పాదయాత్రలో మాట్లాడుతున్న ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏడుకొండలు

మిర్యాలగూడ టౌన్: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఇక నుంచి ఉద్యమం ఉధృతం చేస్తామని మహాజన సోషలిస్టు పార్టీ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏడుకొండలు అన్నారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ సామాజిక వేత్త డాక్టర్ జాడీ రాజు చేపట్టిన పాదయాత్రను శనివారం పట్టణంలోని సాగర్ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఏడుకొండలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి దళితులను మోసం చేసిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్‌పై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే ఇప్పటి వరకు కూడా దాని ఊసేలేదన్నారు. సీఎం కేసీఆర్ అఖిలపక్షంతో వెళ్లి పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ పాదయాత్ర మిర్యాలగూడ నుంచి వెంకటాద్రిపాలెం, శ్రీనివాస్‌నగర్, తుంగపహాడ్ మీదుగా త్రిపురారం మండలానికి చేరుకుంది. ఈ పాదయాత్రలో బొజ్జ సైదులు, ఏపూరి రాజు, మడుపు శ్రీను, సంద్రనాగరాజు, దైద రవి, మోహన్, తలకొప్పుల సైదులు, ప్రసాద్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా దినోత్సవం

హాలియా: సమాజంలో మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పంగవానికుంట తండా అంగన్‌వాడీ కేంద్రంలో మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఆయాలను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్త, ప్రాథమిక పాఠశాల టీచర్ అలివేలు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి సెక్టార్ పరిధిలోని గుడితండా, దేశ్‌ముఖ్‌కుంట గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ, గుడితండా గ్రామ సర్పంచ్ ఎస్. అంజలి, ఎస్. విజయ, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ రెండో వార్డులో గల అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలను సన్మానించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ గౌసియా బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

అన్నప్రాసన, అక్షరాభ్యాసం..

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని 3, 4 అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు బాలాజీతండా అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, కిశోర బాలికలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం



మిర్యాలగూడ: ఆగామోత్కూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో స్టడీ మెటీరియల్ అందజేసిన ఫౌండేషన్ సభ్యులు

మిర్యాలగూడ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ సభ్యుడు గుడిపాటి కోటయ్య అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మోడల్ ప్రశ్నాపత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భూక్యా లక్ష్మణ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవరకొండలో..

దేవరకొండ: మండల పరిధిలోని ముదిగొండ, తాటికోల్ జెడ్పీహెచ్‌ఎస్‌లతో పాటు దేవరకొండలోని కేజీబీవీలో పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు నామని గంగాధర్, వినయ్‌కుమార్, ఎస్‌ఓ సావిత్రి, నక్క వెంకట్ తదితరులున్నారు.

చందంపేటలో..

చందంపేట: నేరేడుగొమ్ము, పెద్దమునిగల్ జెడ్పీహెచ్‌ఎస్‌ల్లో పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లేశ్వర్‌నాయక్, నాగేశ్వరరావు, నవీన్‌రెడ్డి, మహేశ్, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

పెద్దవూర: మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో శనివారం పదో తరగతి విద్యార్థులకు సంబంధించి నాలుగు ఎఫ్ఏలలో నమోదు చేసిన ఇంటర్నల్ మార్కుల రికార్డులను జిల్లా మానిటరింగ్ టీం అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ టీం అధికారులు కె. వెంకటరమణారెడ్డి, అమృతయ్య, రేపాల అశోక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డి. బాలోజీ, కె. శ్రీనివాస్, జ్యోత్స్న, ఆయ పాఠశాలల ఉపాధ్యాయులు ఏ. శైలజ, శ్రీనివాస్, రామ్మోహన్, ఎండీ. షబ్బీర్, కృష్ణ, సంధ్య, శ్రీను, షాహీన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీల్లో 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను శనివారం జిల్లా మానిటరింగ్ బృందం పరిశీలించారు. కార్యక్రమంలో మానిటరింగ్ బృందం సభ్యులు జి. సాంబశివరావు, భీమ, ఎల్. నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండీ అబ్బాస్ అలీ, కేజీబీవీ ఎస్‌ఓ పద్మారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హాలియా: అనుముల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు



డిండి: కందుకూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులతో ఉపాధ్యాయులు



పెద్దఅడిశర్లపల్లి: గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా చేస్తున్న శ్రీసాయి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

హాలియా: అనుముల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానికంగా ఉన్న అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు విద్యార్థులు పూలమాలలు నివాళులర్పించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చంద్రుడునాయక్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

ఇబ్రహీంపేట ప్రాథమిక పాఠశాలలో..

అనుముల మండలంలోని ఇబ్రహీంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులకు హెచ్‌ఎం సంగీతరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దవూర: మండలంలోని పోతునూరు, ఊట్లపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, హెచ్‌ఎంలు సక్రునాయక్, రాంబాయి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు హిమవంతరెడ్డి, జార్జ్, సర్పంచ్ తుమ్మ దుర్గమ్మ, ఎస్ఎంసీ చైర్మన్‌లు సుమలత, సునీత, టీచర్లు పాల్గొన్నారు.



పెద్దవూర: ఊట్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..



చందంపేట: పోలేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో..

గుర్రంపోడు: మండలంలోని తేనపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన స్వపరిపాలనా దినోత్సవంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నోముల యాదగిరి, టీచర్లు పాల్గొన్నారు.

డిండి: మండల పరిధిలోని కందుకూరు జెడ్పీహెచ్‌ఎస్‌తో పాటు ప్రతాప్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో ప్రతిభ కనబరిచ్చన విద్యార్థులకు హెచ్‌ఎంలు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు పాల్గొన్నారు.

చందంపేట: మండలంలోని పోలేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కొమ్ము వెంకటయ్య, నాగిళ్ల మహేశ్, రమేశ్, అందుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: మండల కేంద్రంలోని శ్రీసాయి కృష్ణవేణి పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించిన విద్యార్థులు ర్యాలీగా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుని పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ధర్నా నిర్వహించి, గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వడ్లపల్లి చంద్రారెడ్డి, రాంరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్‌ఎస్‌లోకి..

● దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ: కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ: తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో జాతీయ రాజకీయాల్లో బీఆర్‌ఎస్ క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, నరేందర్‌రావు, నర్సింహారావు, రవి, అక్రమ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులున్నారు.

పార్టీలకతీతంగా 'డబుల్' ఇళ్ల పంపిణీ

మున్సిపాలిటీ పరిధిలో పార్టీలకతీతంగా అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను డ్రా పద్ధతిన మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శనివారం దేవరకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ, పీఏపల్లి, చింతపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు జీఓ నంబర్ 58 ద్వారా మంజూరైన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, శిరందాసు కృష్ణయ్య, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రహత్ అలీ, చంద్రశేఖర్‌రెడ్డి, పాన్నెబోయిన సైదులు, వేముల రాజు, చిత్రం ప్రదీప్ తదితరులున్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



హాలియా: సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా: గ్రామాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. అనుముల మండలంలోని వీర్లగడ్డతండా గ్రామపంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డిగూడెం గ్రామంలో సీడీపీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల, తిరుమలగిరి(సాగర్) మండలాల ఎంపీపీలు పేర్ల సుమతి, ఆంగోతు భగవాన్‌నాయక్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు రావుల రాంబాబుయాదవ్, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు వెంకటయ్య, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజుయాదవ్, మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వడ్డిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సంధ్యా రామునాయక్, కోఆప్షన్ సభ్యుడు షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

మండలంలోని మధారిగూడెం గ్రామానికి చెందిన హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోషం శ్రీనివాస్‌గౌడ్ బావ బెజవాడ వెంకులు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

అనుముల మండలంలోని వీర్లగడ్డతండాకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్సీ కోటిరెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నేనావత్ అశోక్‌కుమార్‌నాయక్, దేపావత్ రామకృష్ణనాయక్, జటావత్ రమేష్, రమావత్ బీమా, మురళి, ఆంగోతు మురళి తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో శేఖర్‌యాదవ్, మనాది పురుషోత్తంయాదవ్, పసుల ప్రసాద్‌యాదవ్, మండల మైనార్టీ సంఘం నాయకులు షేక్ అస్గర్, షేక్ మక్బూల్, సీకే యూత్ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి

దేవరకొండ: జిల్లా బీసీ సంక్షేమ శాఖలో అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ కోరారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ సంక్షేమ వసతి గృహాల్లో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, శానిటేషన్, తాగునీటి కోసం అదనపు ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయం పక్కదారి పడుతుందని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రమావత్ లక్ష్మణ్‌నాయక్, రాహుల్, బాబూలాల్, వేణు, కొండల్, సతీష్, శ్రవణ్ తదితరులున్నారు.

హాలియా: జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అవినీతికి పాల్పడిన జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో సభ్యులు సాయి, పండు, చందు, నవీన్ తదితరులు ఉన్నారు.

బెల్టు షాపులను రద్దు చేయాలి

దేవరకొండ: గీత కార్మికుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న బెల్టు షాపులను ప్రభుత్వం రద్దు చేయాలని తెలంగాణ గీత సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మన్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం దేవరకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం కోసం బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ గీత కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎక్సైజ్ అధికారులే అధిక ధరలకు మద్యం అమ్మకాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే బెల్టు షాపులను రద్దు చేయాలని, లేని పక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో చలమల అంజయ్యగౌడ్, తిరుపతయ్య, పల్సా వీరయ్య, కోటేష్ తదితరులున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గుర్రంపోడు: మండలంలోని గుండ్లకుంట గ్రామంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పిడిగం శ్రీను, మండలి శ్రీను, ఎండీ లతీఫ్, కొండమీది అశోక్, కృష్ణ, యాదయ్య, కొండలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

డిండి: పట్టణ శివపార్వతి ముదిరాజ్ సంఘం నూతన కమిటీని స్థానిక గంగా భవానీ ఆలయంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా పోలం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా తవిటి సుధాకర్, కటకర్ల శ్రీనువాసులు, ప్రధాన కార్యదర్శిగా బల్మూల ప్రేమ్‌కుమార్, కోశాధికారిగా పోలం మల్లేష్, సహాయ కార్యదర్శిగా నూకం శ్రీనివాసులు, ఆడిటర్స్‌గా పోలం సురేష్, బల్మూరి సాయిబాబును ఎన్నుకున్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

చింతపల్లి: మండల పరిధిలోని వెంకటంపేట గ్రామంలో ఆదివారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకు కొనసాగనున్న భవాని రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, పురోహితుడు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్‌యాదవ్, పాండురంగారావు, యాదగిరి, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు

పెద్దవూర: తిరుమలగిరి, పెద్దవూర మండలాల్లోని ఎస్టీ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 199 మంది విద్యార్థులకు నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ సమీకృత బాలికల వసతి గృహంలో శనివారం మోటివేషనల్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కడారు లక్ష్మారెడ్డి, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం డి. బాలోజీ మాట్లాడుతూ.. ప్రణాళికాబద్ధంగా చదివి అత్యుత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. కార్యక్రమంలో వార్డెన్లు కొల్లు బాలకృష్ణ, సంధ్యారాణి, రమేష్, శ్రీను, జానీ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఫిర్యాదుల పరిష్కార వేదిక

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో సోమవారం ఉదయం 11:30 నుంచి విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా రాసి ఫిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి పరిష్కారస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.